వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 84 మంగళవారం | 26 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



8లో

## చాకలి ఐలమ్మకు ప్రభుత్వ గుర్తింపు

చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు







# సీఎం మాటే.. శిరోధార్యం

**నీతి నిజాయతీకి మారుపేరు ‘సిరికొండ’**

మాట కోసం తన సీటును త్యాగం చేసిన నేత

నియోజకవర్గాన్ని ప్రగతి శిఖరాన నిలిపిన మానవతామూర్తి

స్వార్థ రాజకీయాలు ఎరుగని మహోన్నత వ్యక్తి

కక్ష కట్టే గుణం, కబ్జాలు చేసే తత్వం ఆయనది కాదు..

డబ్బులకు అమ్ముడు పోయే నాయకుడు అసలే కాదు

వివరాలు 2లో..

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం ఆయనది. ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేసిన అనుభవం ఆయన సొంతం.. మంచితనానికి మారుపేరు.. క్రమశిక్షణకు నిలువుటద్దం.. పార్టీకి వీర విధేయుడు.. సీఎం కేసీఆర్‌కు నమ్మిన బంటు.. గ్రూపులకు దూరం.. పార్టీ నిర్ణయాలే శిరోధార్యం.. సీఎం మాట జవదాటని అపర లక్ష్మణుడు.. భూపాలపల్లిని జిల్లా కేంద్రం చేయడంతోపాటు నియోజకవర్గాన్ని ప్రగతి శిఖరాన నిలిపిన మానవతామూర్తి.. కక్ష కట్టే గుణం, కబ్జాలు చేసే తత్వం ఆయనది కాదు..డబ్బులకు అమ్ముడు పోయే నాయకుడు అసలే కాదు. ఆయనే మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి. ఆయనపై ఇటీవల కొంతమంది అవాకులు చెవాకులు పేలుతున్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ నియోజకవర్గంలో గందరగోళ పరిస్థితులకు తెర లేపుతున్నారు. అయితే ఆరోపణలు చేసేవారు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రమాణం చేసేందుకు రావాలంటూ ‘సిరికొండ’విసిరిన సవాల్‌కు వారు తోకముడవడం కొసమెరుపు.

**-వరంగల్ వాయిస్, భూపాలపల్లి**



8లో

## మెట్ల బావిలో శివలింగం

బీజేపీ ఆధ్వర్యంలో అభిషేకాలు

తరలి వచ్చిన భక్తులు



## ఘనంగా కుంకుమ పూజ, మహా అన్నదానం

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 56వ డివిజన్ సప్తగిరి కాలనీలో మంగళవారం శ్రీ వరసిద్ధి వినాయక భక్త మండలి కమిటీ అధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొల్లా శ్రీకాంత్, బైరు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, ఉమా మహేశ్వర్, ముప్పు కృష్ణ, రోకుల సందీప్, పి.కిరణ్ కుమార్, జె.రాకేష్, రాజు, బి.వాలు నాయక్, బాలాజీ, వినయ్ కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. **– వరంగల్ వాయిస్, హనుమకొండ**

## డీజేలకు అనుమతి లేదు

రేపే నగరంలో శోభాయాత్ర

వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్

ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

8లో..



వరంగల్ వాయిస్ Evening Daily
మంగళవారం 26, సెప్టెంబర్ 2023
www.warangalvoice.net

# సీఎం మాటే శిరోధార్యం



**నీతి నిజాయతీకి మారుపేరు 'సిరికొండ'**

**మాట కోసం తన సీటును త్యాగం చేసిన నేత**

**నియోజకవర్గాన్ని ప్రగతి శిఖరాన నిలిపిన మానవతామూర్తి**

**స్వార్థ రాజకీయాలు ఎరుగని మహోన్నత వ్యక్తి**

**కక్ష కట్టే గుణం, కబ్జాలు చేసే తత్వం ఆయనది కాదు..**

**డబ్బులకు అమ్ముడు పోయే నాయకుడు అసలే కాదు**

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** రాజకీయ నాయకుడైనా ఆది నుంచి ఆయన ప్రజా సేవకుడు. ప్రజల కోసం కదిలిన సైనికుడు. నిత్య శ్రామికుడు, ప్రజాబంధు ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారి. మానవత్వం మూర్తీభవించిన వ్యక్తిత్వం ఆయనది. మనసున్న మహారాజు. ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావిస్తారు. అన్న అంటే నేనున్నా.. అని స్పందించే సుగుణశీలి. ఆపదలో ఉన్నవారిని అక్కున చేర్చుకొని అండగా నిలిచేతత్వం ఆయనది. అలాంటి నాయకుడిపై కొంత మంది దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆయన అనుచరులు మండిపడుతున్నారు. చారిసాబ్ పై ఆరోపణలు చేస్తున్నవారికి ఆయన అనుచరులు బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతల రమేశ్, కత్తి సంపత్, లెంకల రాజిరెడ్డి, పైడిపల్లి రమేశ్, గోపు భిక్షపతి, రత్నం రవి కుమారస్వామి, పూర్ణచందర్, సుభాష్, ఈర్ల సదానందం, మండల నాయకులు జన్నె యుగంధర్, గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్, రాయని శ్రీకాంత్, కన్నబోయిన అశోక్, కొత్త శ్రీను, గొల్లపల్లి రాజు బాలకృష్ణ, మోత్కూరు సంతోష్, కుమారస్వామి, శ్రీనివాస్, చంద్రమౌళి, మాధవ రెడ్డి తదితరులు సూటిగా ప్రశ్నలు సంధిస్తున్నారు.. వాటికి సమాధానం చెప్పే దమ్ము ఉందా అంటూ నిలదీస్తున్నారు.

## క్రమశిక్షణ సంఘం వేసిందెవరు?..

రాష్ట్రంలో క్రమశిక్షణ సంఘం లేనే లేదు. మరి ఈ సంఘాన్ని ఎవరు వేశారు? మీ వెనకాల ఉన్న తాబేదారులు వేశారా.? క్రమశిక్షణ సంఘానికి మధుసూదనాచారి అధ్యక్షులు అయినట్లు మీరేమైనా కల కన్నారా? ఏమీ తెలియకుండా భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత సిరికొండ మధుసూదనాచారిపై అభాండాలు వేయడం ఎంతవరకు సమంజసం..? మధుసూదనాచారి కుమారుడు ప్రశాంత్ బీఆర్ఎస్ పార్టీ బీఫామ్ తనదని ఎక్కడ చెప్పుకోలేదు.

అంతేకాదు, చారి రూ.కోట్లు తీసుకొని కార్యకర్తలకు అనాయ్యం చేశారని అంటున్నారు? మరి డబ్బులు ఇచ్చినవారు.. డబ్బులు ఇస్తుంటే చూసినవారు, ఆరోపణలు చేస్తున్నవారు భూపాలపల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా?. తనకు ఎలాంటి డబ్బు ముట్టలేదని ప్రమాణం చేయడానికి చారి సిద్ధంగా ఉన్నారు..? సవాల్ స్వీకరించే దమ్ము ఉందా?.. ఖబడ్దార్ లేనిపోని ఆరోపణలు చేస్తే.. పుట్టగతులుండవ్..జాగ్రత్త!

## భూపాలపల్లిని అభివృద్ధి చేసిందెవరు?..

భూపాలపల్లి నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపించింది సిరికొండ మధుసూదనాచారి. 50 ఏళ్లలో జరుగని అభివృద్ధిని నాలుగున్నరేళ్లలో చేసి చూపించారు. అంతేకాదు, పార్టీ పటిష్టత కోసం ఎమ్మెల్యే టికెట్ ను త్యాగం చేసిన ఘనత ఆయనది. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎప్పుడు ఆయన గ్రూపులను ప్రోత్సహించలేదు. మంచి తనానికి మారుపేరుగా నిలుస్తున్న చారిసాబ్ కు ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేసిన అనుభవం ఉంది. సీఎం కేసీఆర్ కు నమ్మిన బంటుగా ఉంటూ పార్టీకి విధేయుడిగా పనిచేస్తున్నారు. సీఎం కేసీఆర్ కు ఇచ్చిన మాట కోసం సీటు త్యాగం చేశారంటే ఆయన త్యాగ నిరతిని అర్థం చేసుకోవచ్చు.



**ఒకటి గుర్తు పెట్టుకోండి.. నిజం నిప్పులాంటిది. నిజాయితీపరుడిపై బురద చల్లాలను కుంటే అది సూర్యుడి మీద ఉమ్మివేసినట్లే అవుతుంది. మూర్ఖత్వంతో చేసే అబద్ధపు ప్రచారం.. మిమ్మల్ని నమ్ముకున్నవాళ్లని నట్టేట ముంచినట్లే అవుతుంది. చేసుకున్నోళ్లకు చేసుకున్నంత అంటారు కదా.. అది ఇదే.. మీకు అర్థం కాదు. సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పట్టించుకోరు ఇది ఇంతే..**

## వీటికి బదులేదీ?..

భూపాలపల్లిలో అభివృద్ధి చేయలేదని అందుకే ఓడిపోయారని అంటున్నారు. మరి భూపాలపల్లి జిల్లా ఏర్పాటుకు కృషి చేసిందెవరు చిన్న పల్లెలను సైతం గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ఎవరిది ? జిల్లా కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, వంద పడకల ఆసుపత్రి, బస్టాండ్, బస్సు డిపో, పార్కు, ప్రభుత్వ కార్యాలయాలు ఎవరు తెచ్చారు చిట్యాలలో 50 పడకల ఆసుపత్రి, పోస్ట్ మార్టంకు అనుమతి తెచ్చిందెవరు? మండలాలు, గ్రామాలకు డబుల్ రోడ్లు వేయించిదెవరు? బస్టాండ్లు, బస్ షెల్టర్లు నిర్మించిందెవరు? కల్వర్టులు, వంతెనలను నిర్మించిదెవరు? అడవి బిడ్డలను ఆదుకున్నది ఎవరు? ఓ స్వచ్ఛంద సంస్థను తీసుకొచ్చి చెంచులకు 500 ఇండ్లకు పైగా నిర్మించిదెవరు? మానేరు వంతెనను మంజూరు చేయించిదెవరు? 500 లకు పైగా చెరువులను మరమ్మతు చేయించిందెవరు? గ్రామ గ్రామాణ విద్యుత్ దీపాలు, వాడవాడలా సీసీ రహదారులు, మురుగు కాలువలు నిర్మించిదెవరు? డీబీఎం 38 కాల్వకు మరమ్మతులు చేయించిందెవరు? సాగునీటిని తెచ్చిందెవరు.? దళితులకు ఇండ్లు నిర్మించిందెవరు? ఊరూరా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయించలేదా? గోదాములను నిర్మించింది మధుసూదనాచారి కాదా? ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారు. మరి అభివృద్ధి చేయలేదని ఎలా అంటున్నారు.

## కుటుంబంపై దుష్ప్రచారం ఎందుకు?



రాజకీయాల్లో మచ్చలేని మనిషి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి. ముగ్గురు సీఎంలతో కలిసిన పనిచేసినా.. ఏనాడు గొప్పలు చెప్పుకోలేదు. నియోజకవర్గ అభివృద్ధికి అనునిత్యం తపిస్తుంటారు. అధికారంలో ఉన్నాం కాదా డబ్బులు సంపాదించుకుందాం.. భూములు కబ్జా చేద్దాం అనే వ్యక్తిత్వం ఆయనది కాదు. పేదలకు న్యాయం జరగాలనే ఆకాంక్షతో ముందుకెళ్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే నిస్వార్థ జీవి చారిసాబ్. ఆయన ఒక్కరే కాదు కుమారుడు సిరికొండ ప్రశాంత్ కూడా పార్టీ కోసం, క్యాడర్ కోసం అనునిత్యం తపిస్తుంటారు. కార్యకర్తలు, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పార్టీ కోసం పాటుపడుతున్నారు. కానీ కొంత మంది పార్టీలో చీలికలు తెచ్చి ఏదో ఒకరకంగా లబ్ధిపొందాలని చూస్తున్నారు. అయినప్పటికీ ప్రశాంత్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అలాంటి కుటుంబంపై కొందరు స్వార్థంతో చేస్తున్న ఆరోపణలపై నియోజకవర్గ ప్రజలు మండిపడుతున్నారు. పేదల బాంధవుడు చారికి వెన్నంటే ఉంటామని, ఆయన కోసం ఏమైనా చేస్తామని జనం శపథం చేస్తున్నారు.

## కలిసి ఉంటున్నా..

భూపాలపల్లి నియోజవర్గ టికెట్ మధుసూదనాచారి ఆశించినప్పటికీ సీఎం కేసీఆర్ సూచన మేరకు తన సీటును త్యాగం చేశారు. దీంతో ఆ సీటు సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డికి కేటాయిస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. చారి, రమణారెడ్డి ఇద్దరు కలిసి పనిచేయాలని సీఎం వారిద్దరికి సూచించారు. ఆయన సూచన మేరకు మధుసూదనాచారి స్థానిక ఎమ్మెల్యేకు సపోర్ట్ చేస్తూ వస్తున్నారు. ఇద్దరు కలిసి ఉంటున్నా.. చారిపై అసత్య ప్రచారం చేయడం క్యాడర్ జీర్ణించుకోలేకపోతోంది.

## సిట్టింగ్‌దే బాధ్యత

నియోజకవర్గంలో ఎమ్మెల్సీ మధుసూదనాచారిపై జరుగుతున్న దుష్ప్రచారాలను నియంత్రించాల్సిన బాధ్యత సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై ఉంది. భూపాలపల్లిలో సొంతిల్లు కూడా లేని మధుసూదనాచారిపై కొందరు కావాలని చేస్తున్న అసత్యపు ప్రచారాలను ఎమ్మెల్యే తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే మొదటికే మోసం వస్తది. చారిపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని అరికట్టకపోతే సిట్టింగ్ ఎమ్మెల్యే మైనస్ అయ్యే అవకాశం ఉంది. ఈ ప్రచారానికి ఎమ్మెల్యే రమణారెడ్డి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే రానున్న ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.





## పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** పారిశుధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా ఇస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర కుమారి అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర, కమిషనర్ రాజులు పాల్గొని మాట్లాడారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. శానిటేషన్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ ఆరోగ్యంగా ఉంటుందని, ఎండకి, వానకు, చలికి తట్టుకొని మున్సిపాలిటీని శుభ్రంగా ఉంచే వారిలో పారిశుధ్య కార్మికులు ఉన్నారని, వారి ఆరోగ్య బాగోగులకై ఒక ఉన్నత లక్ష్యంతో ప్రత్యేక హెల్త్ క్యాంప్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుచ్చి రెడ్డి, కౌన్సిలర్లు కిషన్, ప్రవంతి భద్రయ్య, సుజాత వెంకన్న, కౌసల్య గణేష్ పాల్గొన్నారు.

## ఆర్‌సీఓ అవినీతిపై ఫిర్యాదు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులాల రాష్ట్ర కార్యదర్శి నవీన్ నికోలస్‌ను బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మంద శశికుమార్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల (ఖమ్మం రీజియన్ ) ఆర్‌సీఓపై విచారణ జరపాలని మంగళవారం పూర్తి ఆధారాలతో కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. మహబూబాబాద్ జిల్లాను ఖమ్మం రీజియన్ లో కలిపిన నాటి నుంచి మహబూబాబాద్ జిల్లాలో ఆర్ సీఓ చేసిన అవినీతి అక్రమాలను వివరించారు. 2023-2024 విద్య సంవత్సరం ఇనుగుర్తి సోషల్ వెల్ఫేర్ (బాలికల )లో అసిస్టెంట్ కేర్ టేకర్ పోస్ట్ భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని మూడు నెలలు కావస్తున్న నేటికీ ఈ పోస్టును, మిగతా పోస్టులతో పేపర్ ప్రకటన ఇవ్వకుండా అసిస్టెంట్ కేర్ టేకర్ పోస్టు ఆపి తనకు నచ్చినవాళ్లతో భర్తీ చేయాలని చూస్తుందని ఆరోపించారు. అదేవిధంగా ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, రోనాల్డ్ రోస్ ఉన్న నాటి నుంచి ఖమ్మం రీజియన్ ఆర్ సీఓ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలుమార్లు రాష్ట్ర కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర కార్యాలయంలో ఆర్ సీఓ దగ్గర బంధువు రాష్ట్ర అధికారిగా విధులు నిర్వహిస్తున్నారని, వారి అండదండలతో ఖమ్మం రీజియన్‌లో అవినీతి అక్రమాలకు అడ్డు లేకుండా పోయిందని ఆధారాలతో నవీన్ నికోలస్‌కు వినతిపత్రం అందించారు.

## బీరన్న దేవస్థానంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని ఓ సిటీ బీరన్న దేవాలయంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 3000 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీరన్న దేవస్థాన కమిటీ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, కార్యదర్శి మడూరి వేద ప్రకాష్ , ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, కోశాధికారి అల్లే సంపత్ కురుమ, కార్యవర్గ సభ్యులు కంచ సంపత్ కురుమ, గౌరిశెట్టి శ్రీనివాస్, గాజుల సుమన్, సూదాటి రాజేశ్వరరావు, వెల్ది చక్రధర్, ఆడ్తి సెక్షన్ అధ్యక్షుడు ఏన్ రెడ్డి లింగారెడ్డి, కాటన్ సెక్షన్ అధ్యక్షుడు చింతలపల్లి వీరా రావు , బీరన్న ఆలయ కమిటీ అధ్యక్షుడు కంచ సంపత్ కురుమ, ఉపాధ్యక్షుడు గౌడ నర్సింగం, జాయింట్ సెక్రెటరీ కంచ రవి కురుమ, సలహాదారులు గౌడ మల్లేశం కురుమ, కార్యవర్గ సభ్యులు, బీరన్న వినాయక యూత్ అసోసియేషన్, కురుమ కుల సంఘ పెద్దలు, భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# అన్నదాతలకు అండగా సీఎం కేసీఆర్

## ఎమ్మెల్యే అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఖిలా వరంగల్ మండలానికి 362 మంది రైతులకు పంట నష్ట పరిహారం (ఇన్ పుట్ సబ్సిడీ) కింద మంజూరైన రూ.2కోట్ల 65లక్షల విలువ గల చెక్కులను నాయుడు పెట్రోల్ పంప్ దగ్గర గల వినయ్ గార్డెన్స్ లో ఎమ్మెల్యే అరూరి రమేష్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలని, ఎకరాకు 10వేల రూపాయల నష్ట పరిహారాన్ని అందిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, సాగు నీరు అందిస్తూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం 43, 44 వ డివిజన్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 24మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన రూ.24లక్షల 2వేల 784 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



**బీఆర్ఎస్ పార్టీలో చేరికలు..**

**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ సుబ్బయ్యపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో సమ్మయ్య, మధుకర్, శ్రీపతి కట్టయ్య, అనిల్, రమేష్, రాజమ్మ, చింతల సమ్మక్క, బండారి ఎల్లయ్య, శ్రీపతి కనకరాజమ్మ, శ్రీపతి సంపత్, రజిత, మహేశ్వరి, రాజ్ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గణేష్ నిమజ్జనం సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజాం చెరువును సందర్శించి నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా ఎస్పీ చంద్రమోహన్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ బందోబస్తు చర్యలు నిర్వహిస్తుందని మున్సిపల్ శాఖ అధికారులు నిర్వహణ ఏర్పాట్లు సమీక్షిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించాలని నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. భారికేడ్లు ఏర్పాటు చేయాలని, నిమజ్జనం ప్రాంతమంతా లైటింగ్ తో ఉండాలని, అందు కోసం నిరంతరం విద్యుత్ సరఫరా కోసం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 200కు పైగా విగ్రహాలు ఉన్నట్లు పేర్కొన్నారు. విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేసేందుకు రెండు క్రేన్ లను ఏర్పాటు చేయాలని, అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కమిటీ సభ్యులు సహకరించాలని భారికేడ్లు దాటి ఎవరిని లోనికి రానీయరాదని కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ అలివేలు, ఆర్ అండ్ బీ అధికారి తానేశ్వర్, డీఎస్పీ సత్యనారాయణ, విద్యుత్ శాఖ డీఈ విజయ్, నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి, సీఐ సతీష్, తాసిల్దార్ ఇమ్మానియేల్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, డీఈ ఉపేందర్, కౌన్సిలర్ మార్నేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ధర్నాకు నాయిని సంఘీభావం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలంటూ, ఆశా వర్కర్స్ కు ఫిక్స్ డ్ వేతనాలు, ప్రమాద బీమా, ఈఎస్ఐ, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ కల్పించాలంటూ హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా వర్కర్స్, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు మంగళవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి వారి దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ఆశా వర్కర్స్ కు ఫిక్స్ డ్ వేతనాలు రూ. 18,000 లు నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూసీ ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 106 రోజులు సమ్మె, ధర్నాలు చేసిన, కలెక్టర్ ఆఫీస్ల ముందు ముట్టడి చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదన్నారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు బిల్లులు సకాలంలో అందక కార్మికులు అప్పులు చేసి పథకాలు నిర్వహిస్తూ అనేక ఆర్థిక మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత సారంగం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, NSUI జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కేతిడి దీపక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, నాయిని ఉదయ రెడ్డి, ఆశా వర్కర్స్ సీఐటీయూసీ గౌరవ అద్యక్షుడు రాగుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ధర్మల రామమూర్తి, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణేశుడి దీవెనలు అందరిపై ఉండాలి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తొమ్మిది రోజుల పాటు నిత్య పూజలు అందుకునే ఆ గణేష్ దీవెనలు అందరిపై ఉండాలని భారత రాష్ట్ర సమితి స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గణేష్ విగ్రహం వద్ద కోళ్ల కుటుంబం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెమహేందర్ రెడ్డి, రవి గౌడ్ కోళ్ల, రంగు రాజు గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రవీందర్ జి, కోళ్ల సందీప్ గౌడ్, కోళ్ల సురేష్ గౌడ్, కోళ్ల శ్రీను గౌడ్, ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

# వీరత్వానికి నిదర్శనం చాకలి ఐలమ్మ పోరాటం

## జిల్లా ఎస్పీ చంద్ర మోహన్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ సబ్బండ వర్గాలకు, మహిళ చైతన్యానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. పేదల తరుపున పెత్తందారులతో పోరాడిన ఐలమ్మ తెలంగాణ మహిళ వీరత్వానికి నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి ఎందరో తెలంగాణ ప్రాంత పోరాట యోధులను ప్రత్యేక రాష్ట్రం సాధించడం ద్వారానే స్మరించుకోవడం జరుగుతుందని, నాటి పోరాట యోధుల చరిత్రను నేటి తరం మరవకూడదని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్, సొమ్మాల్లు, డీసీ ఆర్బీ, ఐటీ, ఎస్బీ ఇన్ స్పెక్టర్ నరేందర్, శ్రీనివాస్, రమాకాంత్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మరిపెడలో..



**వరంగల్ వాయిస్, మరిపెడ :** స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ సింధూర రవి నాయక్, కమిషనర్ రాజు లు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని మహిళలకు బాటలు వేసిన విప్లవ మహిళా స్వాతంత్ర్య సమరయోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ భూమి, గౌరవం కోసం పోరాడటానికి వివిధ మహిళలను ప్రేరేపించారని వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు పానుగొతు సుజాతవెంకన్న, మచర్ల స్రవంతి భద్రయ్య, బాణోతు కిషన్ నాయక్, కౌసల్య గణేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాలాజీ, నాయక్, మాజీ ఎంపీటీసీ వస్రం నాయక్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పులలో..



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. దేవరుప్పుల తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ ఐ.హుస్సేన్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు కృపాకర్ రెడ్డి ఆర్ఐ కె.రాజు, జూనియర్ సహాయకులు అనూష, ఏఎస్ఓ మనోజ్, నూతన జూనియర్ సహాయకులు, రికార్డ్ అసిస్టెంట్లు, చైన్ మెన్ లు, అటెండర్ పాల్గొన్నారు.

## తొర్రూరులో..



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు, బొమ్మనబోయిన కుమార్, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, జలగం రవి, గంధం రాజు, కాగు నవీన్, నూకల నవీన్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, అశోక్, యాకన్న పాల్గొన్నారు.

## శాయంపేటలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను మండల రజక సంఘం అధ్యక్షుడు జాలిగాపు అశోక్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఎంపీడీవో కృష్ణమూర్తి, బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, సర్పంచ్ కందగట్ల రవి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, గాదె రాజేందర్, పోలిశెట్టి గణేష్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీవైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్‌లు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

**బీజేపీ ఆధ్వర్యంలో..**

నిజాం నిరంకుశత్వం పరిపాలనకు తన కొంగును నడుముకు చుట్టుకొని కొడవలి చేత పట్టి ఎదురు తిరిగిన వీరనారి చాకలి అయిలమ్మని తెలంగాణ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి కొనియాడారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని శాయంపేటలోని ఐలమ్మ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఆమె విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరహర శెట్టి రామకృష్ణ, కానుగుల నాగరాజు, వనం నిర్మల దేవరాజ్, ఎర్ర రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మారేపల్లి రవీందర్, నిమ్మల రమేష్, మిట్టపల్లి సతీష్, రాజేందర్, రజక సంఘం నాయకులు నడిబొట్టు సాంబయ్య, పైల రమేష్, రవి పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



**వరంగల్ వాయిస్, కాజీపేట :** చాకలి ఐలమ్మ 128 జయంతి వేడుకలను పురస్కరించుకొని ఐలమ్మ విగ్రహాన్ని కాజీపేట రజక సంఘం నాయకులు, కాజీపేట అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట ఫాతిమా నగర్ సెంటర్ లో ప్రతిష్ఠించారు. బీజేపీ మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, ఎలికంటి రాములు ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, చాడ శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దేశ్ ముఖ్ లను, రజాకారులను తరిమికొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. విగ్రహ దాత చలపతి, బీఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేష్, పాలడుగుల శివకుమార్, పాలడుగుల అనిల్, ఎండీ అఫ్జల్, ఎండీ హుస్సేన్, టీడీపీ నాయకులు బర్ల యాకూబ్, సీపీఐ నాయకుడు అశోక్, రజక సంఘం నాయకులు నాగేల్లి సమ్మయ్య, పాలడుగుల సదానందం, వాయిల్లా తిరుపతి, వైనాల భిక్షపతి, నార్లగిరి వెంకట్రాజు, నార్లగిరి తిరుపతి, కొలిపాక రామస్వామి, బాదాజీ సమ్మయ్య, కందరాములు, తిరుపతి, గండిపాటి సమ్మయ్య, రాముల సదనందం, గుడికందుల రుద్రాక్ష, కోడూరు రాజు, ఎం కుమారస్వామి, వి అనిల్, భాస్కర్, మణికుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ



**వరంగల్ వాయిస్, పరకాల :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాములపై, రజాకార్లపై ఉక్కు పిడికిలి బిగించిన ఓరుగల్లు పోరు బిడ్డ, తెలంగాణ వీరవనిత, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్.మడికొండ శ్రీను అన్నారు. సోమవారం స్థానిక శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అమరధామంలో బీఆర్ఎస్ నాయకులు, పరకాల రజక సంఘం నాయకులతో కలిసి స్వర్గీయ చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలను బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. దొరల గడిలను బద్దలు కొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ అని నేటి యువకులు, మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అన్యాయాలను ఎదిరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ మండలప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వెలదే సదానందం, బీజేవైఎం మండల అధ్యక్షుడు పొరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల కార్యదర్శి భయ్యా పైడి, బూత్ అధ్యక్షుడు భయ్యా మాలగం, తోట మల్లేశం, పాయిరాల రాజేందర్, భయ్యా భిక్షపతి, పిసాల సాంబయ్య, పోదిల సారయ్య, పరికిరాల సర్వేశం తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో..



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని మంద కొమురమ్మ నగర్ కాలనీలో ఎంఎస్పీ పార్టీ సీనియర్ నాయకుడు కందిపాటి భిక్షపతి మాదిగ అధ్యక్షతన చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జాతీయ నాయకుడు, ములుగు జిల్లా ఇంచార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ పోలేపాక ప్రవీణ్, ఎంఎస్పీ మహిళ జిల్లా అధ్యక్షురాలు ఎండీ రజియా, వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు చలగొల వెంకన్న, జిల్లా నాయకులు సంగపొంగు శ్రీను, ఈదురు సైదులు, రావుల సమ్మయ్య, కొమిరె రమేష్, నారాయణ, మహిళ నాయకురాళ్లు బొడ సుమిత్ర, గుండెల సరిత, గుంటుక రేణుక, సంగపొంగు ఉమా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** రాబోయే ఎలక్షన్లలో డబ్బు సంచులకు ప్రజాసేవకు మధ్య యుద్ధం జరగబోతుందని మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎలక్షన్లలో పోటీ ధన బలానికి, ప్రజాసేవకు మధ్య జరగనుందని , గత 40 సంవత్సరాలుగా ఎలాంటి పదవులు లేకున్నా అనునిత్యం పేదల పక్షాన పోరాడుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావుకు ప్రజలు మద్దతు పలికేలా ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా శాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సాదు నాగరాజును నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోకిల సుకుమార్, మిట్టపల్లి సతీష్ ఉపాధ్యక్షులుగా మునుకుంట్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ముసుకుల నరేష్ రెడ్డి, కార్య నిర్వాహక కార్యదర్శిగా వల్లెపు దిలీప్, కార్యదర్శిగా మాందాటి తిరుమలేష్, కోశాధికారిగా లడే నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా మల్సాని తిరుపతిరావు, ఎడ్డే సుమన్, అనంతుల విజయ్ వంటేరు శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ మండల నాయకులు మారేపల్లి రవీందర్, నిమ్మల రమేష్, రాజ్‌కుమార్, రాజు, కటయ్య, శివ, సుమన్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్‌లో నియామకాలు నిబంధనలకు విరుద్ధం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** యువజన కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల ప్రమేయం లేకుండా జిల్లాలోని ఇతర నాయకుల ద్వారా పదవులు పొందుతున్న వారి నియామకాలు చెల్లవని యువజన కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రేపల్లె శ్రీ రంగనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యువజన కాంగ్రెస్ విభాగంలో పదవులు పొంది పార్టీ బలోపేతానికి కృషి చేయాలనుకునే ప్రతి ఒక్కరు రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రేపల్లె శ్రీ రంగనాథ్ ద్వారానే పదవులు పొందాల్సి ఉంటుందని కానీ, ఇటీవల జాతీయ కార్యదర్శి సాగరిక రావు చేపట్టిన నియామకాలు చెల్లవని అన్నారు. ఇతరుల ద్వారా పదవులు పొందిన వారి సభ్యత్వాన్ని రద్దు చేస్తామని హెచ్చరించారు.

## దేవుని చెరువును సందర్శించిన సర్పంచ్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** గ్రామంలో బుధవారం వినాయక నిమజ్జనం జరుపు దేవుని చెరువును స్థానిక సర్పంచ్ కందగట్ల రవి సందర్శించి చెరువు కట్టకు ఇరువైపులా ముళ్ల పొదలను, చెట్లను తొలగించి చదును చేయించారు. నిమజ్జనం సందర్భంగా ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేయించారు. ఆయన వెంట కార్యదర్శి రత్నాకర్, ఉప్పు నరసయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు కరాటే పోటీలో గోల్డ్, సిల్వర్ మెడల్స్




**వరంగల్ వాయిస్, వేలేరు :** ఇటీవల సిద్దిపేట జిల్లాలో జరిగిన 37వ జాతీయ షోటోకన్ కరాటే 2023 టోర్నమెంట్ లో కేజీబీవీ వేలేరు విద్యార్థినులు పాల్గొని 4గోల్డ్ మెడల్స్, 4సిల్వర్ మెడల్స్ సాధించారు. ఇందుకుగాను విద్యార్థినిలను కరాటేలో మంచి శిక్షణ ఇచ్చి వారిని మొదటి స్థాయిలో వచ్చినందుకు మాస్టర్ కొయ్యడ సందీప్ను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, పీఈటీ కిరణ్మయి , పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు ఘనంగా సన్మానించారు.

# సబ్బండ వర్ణాల సమగ్ర అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**వరంగల్ వాయిస్ భీమదేవరపల్లి :** స్థానిక ఊరచెరువులో మూడు లక్షల చేప పిల్లలను మంగళవారం ఎమ్మెల్యే సతీష్ కుమార్ వదిలారు. 54,000 భీమదేవరపల్లి,1,36,500 ముల్కనూర్, 1,05,000 చేపపిల్లలుకొత్తపల్లి గ్రామాలకు సంబంధించినవని ఎమ్మెల్యే తెలిపారు. భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా 7,96,000 చేప పిల్లలు వదిలినట్లు చేప పిల్లల ఉత్పత్తి ద్వారా ఒక్కొక్క మత్స్యకారుడికి 30వేల రూపాయలు అదనంగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నేడు వదిలిన చేప పిల్లలు పెరిగి ఎనిమిది వేల టన్నుల ఉత్పత్తి అవుతాయని, అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలో 464 చెరువులు, వివిధ కుంటలు, మరమ్మతులు చేసుకున్నామని పేర్కొన్నారు. అన్ని చెరువులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నాణ్యమైన చేప పిల్లలను వదులుతుందని తెలిపారు. అవి పెరిగి పెద్ద అయిన తర్వాత మత్స్యకారులు వాటిని పట్టుకొని ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టును త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. అందులో కూడా బ్రహ్మాండంగా చేప పిల్లలు వదిలి చేపల ఉత్పత్తి పెంచుతామని పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా 1,06,000 ఎకరాలు సాగునీరు అందిస్తామని తద్వారా హుస్నాబాద్ నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో భీమదేవరపల్లి ఉపసర్పంచ్ పోలు రమేష్, ఎంపీటీసీ సాతూరి రమ ఆంజనేయులు, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జడ్పీటీసీ వంగ రవీందర్, జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గంగిరెడ్డి సుధాకర్, కోటి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# అభినందన సభను విజయవంతం చేయాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ఈ నెల 30న తెలంగాణ వర్కింగ్ ఆఫ్ జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ ) మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గ అభినందసభను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మరిపెడ మండల కమిటీ తెలిపింది. మంగళవారం మరిపెడలో ఆహ్వాన పత్రికలను జిల్లా ఉపాధ్యక్షుడు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరాయంగా కృషి చేస్తున్న ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అన్నారు. ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పడిన నూతన జిల్లా కార్యవర్గానికి మరిపెడలో అభినందన సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు సత్తార్ పాష, ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, కోశాధికారి పి చంద్రశేఖర్ తెలిపారు. 30న జరిగే అభినందన సభకు స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని జర్నలిస్టు సోదరులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా, మండల ఉపాధ్యక్షులు తిరుమల రావు, గోవర్ధన్, సహాయ కార్యదర్శులు వేణు, షాన్ వాజ్, కమిటీ సభ్యులు తిరుపతి నాయక్, శ్రీనివాస్, పోస్ట్ వెంకన్న, లక్ష్మీనారాయణ, వెంకన్న, ఉప్పలయ్య, శ్రీ కుమార్, సురేష్, వెంకన్న, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు కొత్త నాటకం

### బీజేపీ నేత పెసరు విజయచందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** జాగలేకుంటే గృహలక్ష్మి గోవిందా అని డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గం పరకాల మండలం వెలంపల్లి గ్రామంలో పరకాల రూరల్ అధ్యక్షుడు పుట్ట రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు. తదనంతరం పరకాల బీజేపీ రూరల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలవేళ కొత్త నాటకం బీఆర్ఎస్ ప్రభుత్వం ఆడుతుందని ఎద్దేవా చేశారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గత ఎన్నికలలో చేసిన వాగ్దానాలు ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018 ఎన్నికలలో ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ,ఐదు లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసి ఇప్పటివరకు ఎవరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఎన్నికలవేళ కొత్తగా గృహలక్ష్మి పథకం తీసుకొచ్చి జాగా ఉన్న వారికే మూడు లక్షలు అంటూ కొత్త నాటకాలు ఆడుతున్నారని అన్నారు. నిజమైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఉండవని వారికి గృహలక్ష్మి ఇవ్వకుండా గోవిందా అంటున్నాడని అన్నారు. రెండుసార్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానానని, ఈ ఎన్నికలలో పరకాల నియోజకవర్గం ప్రజల ఆశీస్సులతో పోటీ చేస్తానని ప్రజలందరూ ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా మీ ముందుండి సంక్షేమ పథకాలు అందిస్తానని వాగ్దానం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కొమ్మిడి మహేందర్ రెడ్డి, జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కాసాగాని రాజ్ కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కునూరు వీరస్వామి గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు కాసాగాని సాయికుమార్, వెలంపల్లి బూత్ అధ్యక్షుడు బండి రాజేష్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** పకడ్బందీగా గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. మంగళవారం నిమజ్జనం ఏర్పాట్లను కమిషనర్ సరస్వతి మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోనుగోటి సోమేశ్వరరావు, సీఐ సత్యనారాయణతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ఏర్పాట్లకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు, ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగదీష్, మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్ భూసాని రాము, గజానంద్, కొలుపుల శంకర్, నాయకులు గుండాల నరసయ్య, నాగరాజు, దొంగరి శంకర్, అనిల్, జై సింగ్, కుర్ర శ్రీనివాస్, రవి, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన కులాల తిరుగుబాటు బావుటా ఐలమ్మ

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆరుగాలం కష్టించి పండించిన పంటను దొరలు తమ గుండాలతో ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించినప్పుడు ఐలమ్మ ఉగ్రరూపం ధరించి గుతుప అందుకొని దొరలను గుండాలను గడీల వరకు తరిమిందని బీసీ హక్కులసాధనసమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. ఆమె సాహసోపేతమైన పోరాటమే అణగారిన వర్గాల తిరుగుబాటు బావుటగా ఐలమ్మ ఘనతకెక్కిందని, ఆ పోరాటమే భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరిగా నిలిచిందన్నారు. మంగళవారం వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో ఐలమ్ మచిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వెంకట్రాములు ప్రసంగిస్తూ నేటికీ కుల వివక్షత కొనసాగుతుందని, రాజ్యాధికారం అగ్రవర్ణాల చేతిలో బందీగా మారిందన్నారు. ఇటీవల కేంద్రం ఆమోదించిన మహిళ రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళల కోటా లేకపోవడం, బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్ బిల్లు పెట్టకపోవడంతో బీసీల ఎడల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుందన్నారు. ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని నేటితరం చైతన్యంతో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఐలమ్మపోరాటం నిరూపించిందన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పరికిరాల రమేష్, జన్నురవి, కొత్తకొండ సమ్మయ్య, చంద్రశేఖర్, చిన్నపైడి, శంకర్, సుందర్, రాజు, నరేష్ , హరిబాబు, షాబాన్, విక్టోరియా, విజయ, జగదీష్, హైమా, మాతంగి రాజు, నాగరాజు పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీకి ఎదురొడ్డిన వీరనారి ఐలమ్మ

### కలెక్టర్ కె.శశాంక



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ శశాంక కొనియాడారు. మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల శాఖ అధికారులు సంఘాల నాయకులతో నిర్వహించిన చాకలి చిట్యాల ఐలమ్మ జయంతి మహోత్సవానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల రజక కులంలో పుట్టిన భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం శ్రమ దోపిడిని అరికట్టేందుకు 75ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదిరించి పోరాడాలని ఆలోచించిన ధీరవనిత వీరనారి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే శాఖ దృష్టికి తీసుకురావాలని కోరారు. రజక సంఘ ప్రతినిధులు కోరిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, రజక సంఘ నాయకులు గోపాల్, శ్రీనివాస్, పద్మ, చంద్రయ్య, గోపి, భిక్షపతి, వెంకన్న, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ప్రతాప్ నగర్‌లో అన్నదానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా అని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సు ప్రతాప్ నగర్ లో శ్రీ లక్ష్మి గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాత కేదాసి దర్మవీర్ ప్రియాంక గణపతి నవరాత్రుల ఉత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రారంభించారు. వినాయకుడికి నవరాత్రులు పూజలు చేయడం వలన భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూర రాజు, బూర శివ సాయి, బూర రేవంత్, కొదాటి అరుణ్, అడ్డగట్ల వరుణ్, మొర ఈశ్వర్, మార్గం విఘ్నేష్, భక్తులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపుల పునరుద్ధరణ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనుల వల్ల ప్రజలకు నీటిని సరఫరా చేసే తాగునీటి పైపులు ధ్వంసం కాగా ప్రజలు నీటికి ఇబ్బంది పడుతున్నారని నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి సమస్య గురించి వివరించారు. దీంతో తక్షణమే స్పందించి ఎమ్మెల్యే నిధుల నుంచిపైప్ లైన్ కోసం అయ్యే నిధులను ఇవ్వడం జరిగింది. మంగళవారం నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు పైపులైన్ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిన్నెర మణి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం



**వరంగల్ వాయిస్, చిట్యాల :** మండలంలోని నవాబు పేట గ్రామానికి చెందిన 50మంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భూపాలపల్లి శాసనసభ సభ్యుడు గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో వచ్చిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా నడవాలని, పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే గండ్ర తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధ, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సాద రాజు, గ్రామ పార్టీ నాయకులు ఉన్నారు.

## నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, పరకాల :** రేపు గణేష్ నిమజ్జనం సందర్భంగా పరకాలలోని చలివాగు దగ్గర గణేష్ నిమజ్జన ప్రాంతాన్నిమున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు గణేష్ నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. వీరితో పాటు గౌరవ కౌన్సిలర్లు గొర్రె స్రవంతి రాజు, నల్లెల్ల జ్యోతి అనిల్‌కుమార్, పసుల లావణ్యరమేష్, ఏకు రాజు ఉన్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు



**వరంగల్ వాయిస్, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలో రెడ్డి గాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య మండపం వద్ద మంగళవారం సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు సాంప్రదాయ రీతిలో భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. అనంతరం చల్ల జక్కిరెడ్డి-లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కామిడి వెంకట్ రెడ్డి, చినాల రమేష్ రెడ్డి, ములుకల సంపత్ రెడ్డి, బొమ్మన శ్రీనివాస్ రెడ్డి, కామిడి రాజబాబు, రత్న సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీ కరపత్రాల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి చెస్ చదరంగ పోటీల కరపత్రాలను షాప్ మాజీ డైరెక్టర్ రాజనాల శ్రీహరి ఘనంగా ఆవిష్కరించారు. ఈ పోటీలు ములుగు రోడ్డు సమీపలో గల శరణ్య గార్డెన్స్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అండర్- 9విభాగంలో 1-1-2014న, అండర్-13 1-1-2010న అండర్-15 1-1-2008న జన్మించిన వారు అర్హులని నిర్వహణ కార్యదర్శి కోచ్ కన్నా పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9059522986 నెంబరు సంప్రదించమని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ తిరుపతిరెడ్డి, ఏం పరశురాములు పాల్గొన్నారు.

## బహుజన చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక

### కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్



**వరంగల్ వాయిస్, మడికొండ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతి కార్యక్రమాన్ని మడికొండ చౌరస్తాలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, మాజీ మడికొండ రజక సంఘం అధ్యక్షుడు, గంగారపు వీరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ పాల్గొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి, ధైర్య సాహసాలను చిట్యాల ఐలమ్మ ప్రతీక అని తెలిపారు. 46వ డివిజన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నర్మేట భిక్షపతి గాండ్ల, ఉపాధ్యక్షులు కొలిపాక కుమార్ బాబు, బరిగల కృష్ణమూర్తి, డివిజన్ ప్రధాన కార్యదర్శి తూర్పాటి అబ్బాసాయిలు, పట్టణ శాఖ బిసి సెల్ అధ్యక్షుడు గోపన బోయిన రాజు, సీనియర్ నాయకులు వస్కుల దేవేందర్, రాసమల్ల వెంకటస్వామి, రాసమల్ల రాజు, నమిండ్ల స్వామి, కందగట్ల సుదర్శన్, గడ్డం అయిలయ్య, మెట్టుగుట్ట మాజీ ధర్మకర్త పల్లపు రాజ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆరూరి తిరుపతి, వస్కుల వెంకటస్వామి, క్రాంతి కుమార్ దబాంగ్, అరూరి రవికుమార్, వస్కుల రమేష్ , కడమంచి మహేందర్, అరూరి వెంకటేశ్వర్లు, వస్కుల వీరస్వామి, వస్కుల సుధాకర్, సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకులు, పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పచ్చదనంతో ఉన్న ప్రాంతాలన్నీ అహ్లాదకరంగా ఉండి ఆరోగ్యంగా జీవిస్తారని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. మంగళవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 1200 వందల పండ్ల మొక్కలు, పూల మొక్కలను ప్రజలకు కార్పొరేటర్ మరుపల్ల రవి అందజేశారు. ఈ కార్యక్రమంలో హరితహారం నోడల్ అధికారి ఈ.రవిరాజ్, సీవో సునీత, ఆర్పీలు, ఓబీలు, మహిళా సంఘం సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, జవాన్ ప్రశాంత్ ఉన్నారు.



# నితిన్ సరసన కాంతారా ఫేమ్

హిట్టు, ఫ్లాప్ టాక్‌తో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు నితిన్ . ఈ యంగ్ యాక్టర్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'తమ్ముడు' .ఆగస్టులో హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు-శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా కాంతార ఫేం సప్తమి గౌడ నటిస్తోంది. వర్ష బొల్లమ్మ ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించబోతుందట. త్వరలోనే ప్రొడక్షన్ టీం వర్ష బొల్లమ్మ పాత్రకు సంబంధించిన వివరాలపై క్లారిటీ ఇవ్వనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. నితిన్ మరోవైపు యువ దర్శకుడు వెంకీకుడుముల డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ సినిమాలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. దీంతోపాటు వక్కంతం వంశీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాలో కూడా నటిస్తున్నాడు నితిన్. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ మూవీ నుంచి విడుదల చేసిన డేంజర్ పిల్లా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట వైరల్ అవుతోంది.



# నరకాసుర నుంచి సాంగ్ విడుదల



'పలాస 1978' సినిమాతో హీరోగా సూపర్ పాపులారిటీ తెచ్చుకున్నాడు యువ నటుడు రక్షిత్ అట్లూరి. ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'నరకాసుర' సెబాస్టియన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన ఈ సినిమా టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి నిన్ను వదిలి సాంగ్‌ను లాంఛ్ చేశారు. ఈ పాట అందమైన ప్రకృతి మధ్యలో మెలోడియస్‌గా సాగుతూ.. మ్యూజిక్ లవర్స్‌కు సరికొత్త అనుభూతి అందిస్తోంది. శ్రీరామ్ తపస్వి రాసిన ఈ పాటను విజయ్ ప్రకాశ్, చిన్మయి శ్రీపాద పాడారు. ఈ చిత్రానికి ఔజీలౌజీ ఖీజీతీజీ ంతిబ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన రక్షిత్ అట్లూరి లుక్ నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిల్మ్ మేకర్ బ్యానర్లపై అజ్జా శ్రీనివాస్, కరుమూరు రఘు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రక్షిత్ మరోవైపు ఆపరేషన్ రావణ్ (క్షూ।సజీబితీనీని ఖీంరుంఔ) చిత్రంలో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీ నుంచి లాంచ్ చేసిన లుక్, గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఇంటెన్సివ్‌గా, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సాగే స్టోరీతో సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. మీ ఆలోచనలే మీ శత్రువులు.. అనే ట్యాగ్‌లైన్‌తో హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ చిత్రంలో మలయాళ భామ సంగీర్తన విపిన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



# ఇరైవన్‌కు.. ఎ సర్టిఫికెట్

కోలీవుడ్ అగ్ర హీరోయిన్ లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో బిజీబిజీగా గడుపుతోంది. ఇటీవలే షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చి భారీ సక్సెస్ అందుతుంది. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వం వహించిన 'జవాన్' బాక్స్ ఆఫీస్ వద్ద వెయ్యికోట్ల దిశగా పరుగులు పెడుతోంది. ఈ క్రమంలోనే జవాన్ సక్సెస్ తో నయనతార సినిమాలకు ఇప్పుడు మరింత డిమాండ్ పెరిగింది. ఇటీవల 'జవాన్' తో ప్రేక్షకులను అలరించిన నయనతార ఇప్పుడు త్వరలోనే 'ఇరైవన్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇందులో తమిళ స్టార్ హీరో జయం రవికి జోడిగా నయనతార నటిస్తోంది. రీసెంట్ గా విడుదలైన ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. సెప్టెంబర్ 28న విడుదల కాబోతున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేస్తుంది. ఎవరూ ఊహించని విధంగా ఈ సినిమాకి సెన్సార్ టీం ఎ సర్టిఫికెట్ ఇవ్వడం ఇప్పుడు షాకింగ్ గా మారింది. అంతేకాదు సినిమాలో ఎటువంటి కట్స్ లేకుండా జీరో కట్స్ తో సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేసినట్లు సమాచారం. సినిమాలో హింస ఎక్కువగా ఉండటమేనట. ఫ్యాషన్ స్టూడియోస్ బ్యానర్ పై దర్శకుడు అహ్మద్ ఈ చిత్రాన్ని సైకాలజీకల్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందించాడు. సినిమాలో క్రైమ్ సీన్స్ ని చాలా భయంకరంగా, హింసాత్మకంగా చూపించడంతో ఈ మూవీకి ఎ సర్టిఫికెట్ వచ్చినట్లు తెలుస్తోంది. 'రాక్షసుడు' మూవీ తరహాలో సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ గా ఈ సినిమా సాగనుందట.



# ఆస్కార్ రేసులో ..





అనితర సాధ్యం అనుకున్న ఆస్కార్‌ను ఆర్‌ఆర్‌ఆర్ గెలిచి తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ సినిమాలోని నాటు నాటు పాటకు గానూ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అవార్డు వరించింది. ఈ సినిమా ఇచ్చిన ఊపుతో పలువురు దర్శక నిర్మాతలు తమ సినిమాలను ఆస్కార్ రేంజ్‌లో ప్లాన్ చేస్తున్నారు. ఇక వచ్చే ఏడాది జరిగే ఆస్కార్ కోసం ఇప్పటి నుంచే సినిమాల ఎంపిక కోసం కసరత్తులు చేస్తున్నారు. ఇక ఇప్పటివరకు 22 సినిమాలు అధికారిక ఎంట్రీకి వచ్చినట్లు ఇన్‌సైడ్ టాక్. ఆ 22 సినిమాల్లో రెండు తెలుగు సినిమాలు కూడా ఉన్నాయి. అవే బలగం, దసరా సినిమాలు. ఇక వీటీతో పాటుగా ది కేరళ స్టోరీ, గదర్-2, రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని, జ్విగాటో, దీ స్టోరీ టెల్లర్ వంటి పలు సినిమాలు ఎంట్రీకి వెళ్లాయి. ప్రముఖ ఫిల్మ్ మేకర్ గిరీష్ కాసరవల్లి నేతృత్వంలో 17 మంది సభ్యులతో కూడిన ఆస్కార్ కమిటీ చెన్నై వేదికగా ఆస్కార్ ఎంట్రీ కోసం దరఖాస్తు చేసుకున్న సినిమాలను వీక్షిస్తోంది. బలగం, జ్విగాటో, విడుదలై-1 సినిమాల్లో ఒకటి ఆస్కార్ ఎంట్రీ సాధించే చాన్స్‌లు అధికంగా ఉన్నాయని సమాచారం. మరి ఈ సారి ఆస్కార్స్‌కు భారత్ నుంచి ఏ సినిమాను పంపుతారో చూడాలి. ఇక ఈ మధ్యనే జవాన్ దర్శకుడు అట్లీ.. ఓ సందర్భంలో ఆస్కార్‌కు జవాన్ సినిమా కూడా నామినేషన్‌కు పంపే ఆలోచినలో ఉన్నామని చెప్పి ట్రోలర్ రాయుళ్లకు టార్గెట్ అయ్యాడు. కమర్షియల్ సినిమాను అకాడమీ అవార్డులకు పంపి ఏం సందేశం ఇవ్వాలను కుంటున్నారని నెటిజెన్లు గట్టిగానే ట్రోల్స్ చేశారు. ఇక రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని సినిమా కూడా ఏ విధంగా ఆలోచించి ఆస్కార్ ఎంట్రీకు రెడీ చేశారని పలువురు నెటీజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

# చాకలి ఐలమ్మకు ప్రభుత్వ గుర్తింపు

**చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు**



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** తెలంగాణ ప్రభుత్వంలోనే చాకలి ఐలమ్మకు తగిన గుర్తింపు లభించిందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా న్యూ శాయంపేటలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. సమైక్య రాష్ట్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదని, అదే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆమె విగ్రహ ప్రతిష్టాపనతోపాటు భవన నిర్మాణానికి అనేక నిధులు వెచ్చించామన్నారు. రాష్ట్రంలోని లాండ్రీ షాపులకు ఉచితంగా కరెంటు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. ఆత్మగౌరవంతోనే కుల సోదరులందరూ ఆర్థికంగా బలపడుతున్నారన్నారు. అనేకమంది రజకులకు బీసీ బందు ద్వారా లబ్ది చేకూర్చనున్నట్లు ప్రకటించారు. ఇతర పార్టీలు చాకలి ఐలమ్మ పేరును రాజకీయంగా వాడుకున్నారని, తమ ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి అధికారకంగా జయంతి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేందర్, కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ , స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, కార్పొరేటర్లు, రజక ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



### పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో..

చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పరిపాలన విభాగం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సీపీ ఏవీ రంగనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఆర్ ఐ, ఇన్స్ స్పెక్టర్లు పరిపాలన విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్ల బావిలో శివలింగం

**బీజేపీ ఆధ్వర్యంలో అభిషేకాలు, తరలి వచ్చిన భక్తులు**



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** కాకతీయ రాజులు నిర్మించిన అతి పురాతనమై మెట్ల బావిలో శివలింగం బయటపడింది. అభివృద్ధి పనుల్లో భాగంగా బావిలో పూడిక తీస్తుండగా పరమశివుడి లింగం వెలుగు చూసింది. దీంతో శివనగర్ తోపాటు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన మహిళలు, భారతీయ జనతా పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలి వచ్చి లింగాన్ని బిల్వ వృక్షం కింద నెలకొల్పి భక్తితో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ బాబు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాతన విగ్రహాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందన్నారు. వేద పండితుల సలహా మేరకు గుడి నిర్మాణం చేసి లింగాన్ని ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్జల లింగమూర్తి, బైరి శ్యాంసుందర్, గట్టి గొప్పుల రాంబాబు, మార్త ఉషారాణి, ఆడెపు వెంకటేశ్వర్లు, చిలువేల రాజేందర్, బైరి నాగరాజు, మైదం వీరస్వామి పాల్గొన్నారు.

### ఉద్యమ స్ఫూర్తి చాకలి ఐలమ్మ..

భూమికోసం, భుక్తికోసం తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనితగా చరిత్రలో చాకలి ఐలమ్మ నిలిచిపోయిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్బంగా మంగళవారం వరంగల్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి, తూర్పు నియోజకవర్గ నాయకులు గంట రవికుమార్, జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, రజిక సెల్ కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్, బండి సాంబయ్య, జలగం రంజిత్, దేవేందర్ రెడ్డి, ఎరుకల రఘునారెడ్డి, వన్నాల వెంకటరమణ, బైరి మురలీకృష్ణ, గట్టి కొప్పుల రాంబాబు, బైరి నాగరాజు, ఎల్లబోయిన చంద్రమోహన్, ఇనుముల అరుణ్, క్రాంతి, గోవింద్ సింగ్, మొంద్రాతి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీజేలకు అనుమతి లేదు

**రేపే నగరంలో శోభాయాత్ర**

**భక్తిశ్రద్ధలతో నిమజ్జోత్సవంలో పాల్గొనాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్**

**ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని నగరంలో శోభాయాత్ర నిర్వహించనున్నారు. దీంతో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం వెల్లడించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిమజ్జోత్సవంలో పాల్గొనాలని డీజే సౌండ్ వినియోగించిన వారిపై కేసు నమోదు చేయడంతోపాటు డీజే సౌండ్ సిస్టంను సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొన్నా, మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. రేపు మధ్యాహ్నం 2 గంటలనుంచి మరుసటి రోజు గురువారం ఉదయం 10 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు, ఆంక్షలు కోనసాగుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

### వినాయక విగ్రహాల తరలింపుపై ఆంక్షలు..

లిసిద్దేశ్వర గుండములో నిమజ్జనం చేసిన తరువాత వాహనాలు శాయంపేట వైపు వెళ్ళే రోడ్డు ద్వారా వెళ్ళవలెను. ఆరు అడుగుల కన్న ఎక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలతో కూడిన వాహనాలు, వినాయక విగ్రహాలతో కూడిన లారీలు సిద్దేశ్వర గుండంలో నిమజ్జనానికి అనుమతించబడవు. ఇట్టి వినాయక విగ్రహలను కోట చెరువు లేదా చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేయాల్సి ఉంటుంది.

- శాయంపేట వైపు నుంచి వచ్చు వినాయక విగ్రహ వాహనాలు వయా హంటర్ రోడ్, అదాలత్, హన్మకొండ చౌరస్తా మీదుగా ప్రయాణించవలెను.
- కోట చెరువు వైపు నిమజ్జనం కొరకు వెళ్ళే వాహనాలు పెద్దమ్మగడ్డ, ములుగు జంక్షన్, ఎంజీఎం, ఆటోనగర్ మీదుగా కోటచెరువుకు వెళ్ళవలెను.
- ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి ప్రాంతాల నుంచి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధం చెరువులో నిమజ్జనం చేయవలెను.
- చిన్నవడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేసిన వాహనాలు ఏనుమాముల రోడ్ నుంచి నర్సంపేట రోడ్ వైపునకు వెళ్ళవలెను.
- కోట చెరువులో వినాయక విగ్రహ నిమజ్జన అనంతరం వాహనాలు హనుమాన్ జంక్షన్, పెద్దమ్మగడ్డ నుంచి కేయూసీ జంక్షన్ మీదగా తిరిగి వెళ్లాల్సి ఉంటుంది.

### భారీ వాహనాల మళ్ళింపు..

- ములుగు, భూపాలపల్లి నుంచి హైదరాబాద్ వెళ్ళాల్సిన భారీ వాహనాలు ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుంచి వెళ్లాల్సి ఉంటుంది. అదే విధంగా భూపాలపల్లి, పరకాల నుంచి ఖమ్మం వెళ్ళాల్సిన భారీ వాహనాలు ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కరుణాపురం, మడికొండ, కడిపికొండ, నాయుడు పెట్రోల్ పంపు మీదుగా వెళ్ళాలి.
- భూపాలపల్లి, పరకాల నుంచి నర్సంపేట వైపు వెళ్ళాల్సిన వాహనాలు కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్ పిరీలు, గొర్రెకుంట మీదుగా వెళ్లాలి.
- సిటీ లోపలికి వచ్చు భారీ వాహనములకు ఎలాంటి అనుమతులు లేవు. వాటిని సిటీ అవతల ఆపుకోవాల్సి ఉంటుంది. నగరంలో తిరుగు అన్ని వాహానాలకు ట్రాఫిక్ ఆంక్షలు వర్తిస్తాయి.
- ములుగు, పరకాల నుంచి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ, కేయూసీ, సీపీఓ, అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్ కు చేరుకోవాల్సి ఉంటుంది.
- హనుమకొండ బస్టాండ్ నుంచి బయలుదేరి ములుగు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సీపీఓ ద్వారా కూయూసీ జంక్షన్ మీదుగా వెళ్ళాలి.
- హనుమకొండ బస్టాండ్ నుంచి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళాలి.
- వరంగల్ బస్టాండ్ నుంచి హనుమకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి, రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సు గుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హనుమకొండకు చేరుకోవాల్సి ఉంటుంది.

# విద్యార్థులకు బీపీ చెకప్ క్యాంప్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 36వ డివిజన్ చింతల్ లోని వీనస్ డీజీ హై స్కూల్ లో 8, 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా రక్త గ్రూప్, బీపీ చెకప్ నిర్వహించినట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ వరంగల్ జిల్లా ఐటీ, సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్ తెలిపారు. విద్యార్థులతోపాటు వారి తల్లి దండ్రులకు కూడా పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన స్కూల్ ఉపాధ్యాయులు ఎండీ సలీమ్, ఆజాం, రాధిక, సుల్తానా, ప్రణిత, అలేఖ్య, ముంతాజ్, సౌజన్య, మమత, అశోక్, భరత్, స్కూల్ యాజమాన్యానికి క్యాంపు నిర్వహకులు బలవారి సుధీర్ కృతజ్ఞతలు తెలిపారు.

# సిటీ సదస్సుకు హాజరైన మేయర్ సుధారాణి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరంలో స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సదస్సుకు స్మార్ట్ సిటీస్ మిషన్ జాయింట్ సెక్రెటరీ కునాల్ కుమార్ తో కలసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. వీరి వెంట స్మార్ట్ సిటీ వరంగల్ పీఎంఈ ఆనంద్ వోలెటి తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com